## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ


గోపాల్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, మే 15 : మండలంలోని సిరిపురం బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్‌రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి దశ దినకర్మ గురువారం జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై గోపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోశబోయిన మల్లేశం, నాయకులు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, రమేశ్, అశోక్, వెంకటేశం, ముత్తయ్య, సంతోష్, ఆమేర్, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, స్వామి, సైదులు, కృష్ణ పాల్గొన్నారు.

## అహ్మద్‌నగర్‌లో వాటర్ ఫిల్టర్ ప్రారంభం


వాటర్ ఫిల్టర్ ప్రారంభిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, మే 15 : మండలంలోని రామాజిపేట మధిర గ్రామమైన అహ్మద్‌నగర్‌లో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా నీటి శుద్ధి యంత్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేరుకొండ రాజు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనకు మహేందర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ సర్పంచులు మొగిలిపాక తిరుమలారమేశ్, బాలనర్సయ్య, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామిగౌడ్, నాయకులు పరశురాములు, దేవేందర్, శ్రీలత, సత్తయ్య, సుదర్శన్, ముత్యాలు, బాబు, నర్సింహులు, ఎల్లయ్య, భిక్షపతి, నర్సయ్య పాల్గొన్నారు.

## పైలట్ మండలంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు


రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను స్వీకరించి మాట్లాడుతున్న తాసీల్దార్ లావణ్య

ఆత్మకూరు(ఎం), మే 15 : భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల కోసం జిల్లాలో మొదటిసారి ఆత్మకూరు(ఎం)ను పైలట్ ప్రాజెక్టు మండలంగా ఎంపిక చేశారు. ఈ నెల 5న ప్రారంభమైన సదస్సులు గురువారం ముగిశాయి. మండల కేంద్రంలో చివరి రోజు జరిగిన సదస్సులో తాసీల్దార్ లావణ్య పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి పరిశీలించారు. జూన్ 2వరకు రైతులు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను విజయవంతం చేసిన రైతులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ సఫియొద్దీన్, ఆర్ఐ మల్లికార్జున్‌రావు, సర్వేయర్ స్వప్న, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యత పెంపొందించుకోవాలి

రామన్నపేట, మే 15 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యత పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి గవ్వ జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం వేసవి శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు వేసవి శిక్షణలో భాగంగా ఇండోర్, ఔట్‌డోర్ గేమ్స్‌తోపాటు, స్పోకెన్ ఇంగ్లిష్, చిత్రలేఖనం, కరాటే విభాగాల్లో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు చారి, మజీద్, కరాటే సీనియర్ కోచ్ అప్పం చెన్నకేశ్వర్, ఇన్‌స్ట్రక్టర్ తెల్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## వేసవి శిబిరాలను వినియోగించుకోవాలి : ఎంఈఓ


గుండాల ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులతో ఎంఈఓ అగ్గిరాములు

గుండాల, మే 15 : వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ మన్నె అగ్గిరాములు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు వేసవిలో సమయాన్ని వృథా చేయకుండా ఈ శిబిరాలు ఎంతో దోహదపడుతాయన్నారు.

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గౌడుగు బాలరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మమత, ఉపాధ్యాయులు రవి, సీఆర్పీ లింగయ్య, పీటీఐ నర్సమ్మ, ట్యూటర్ కల్పన, శ్రీమన్‌రాజ్ పాల్గొన్నారు.

## దివ్యాంగురాలిని అవమానించిన కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

భువనగిరి అర్బన్, మే 15 : దివ్యాంగుల హక్కులకు భంగం కలిగించిన కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశ్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహ అన్నారు. పట్టణంలోని భువనగిరి బస్టాండ్‌లో గురువారం వారు మాట్లాడుతూ భువనగిరి నుంచి ఉప్పల్ వెళ్లేందుకు జనగాం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును భువనగిరి బస్టాండ్‌లో జి.రేణుక అనే దివ్యాంగురాలు తన చంటి పిల్లాడితో ఎక్కిందన్నారు. బసులో దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో కూర్చోవడానికి ప్రయత్నం చేయగా అప్పటికే అందులో ఇతరులు కూర్చున్నారని చెప్పారు. రేణుక కండక్టర్‌తో చెప్పినా స్పందించకుండా రాసినంత మాత్రాన కూర్చోనివ్వాలా? అని వెటకారంగా మాట్లాడారని తెలిపారు. దివ్యాంగురాలి ఆత్మాభిమానం దెబ్బతీసేలా ప్రవర్తించిన కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 'రైతుల కంటే అందాల పోటీలే ఎక్కువ'

బొమ్మలరామారం, మే 15 : రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముడుపోక పడిగాపులు పడుతుంటే సీఎం రేవంత్‌రెడ్డి అందాల పోటీల మీద దృష్టి పెట్టడం దారుణమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో 30రోజులుగా ధాన్యం కాంటా వేయడంలేదని, వర్షాలు పడి తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. దళారులకు తక్కువ ధరకు అమ్ముకొంటున్నారని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఫక్కీర్ రాజేందర్‌రెడ్డి, నాయకులు వినోద్‌నాయక్, రవీందర్‌రెడ్డి, రంగారెడ్డి, ఆనంద్, రవీందర్‌రెడ్డి, భాస్కర్, గణేశ్, శశిరెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

మోత్కూరు, మే 15 : మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీకి చెందిన రిక్షా కార్మికుడు వరదాటి వెంకన్న భార్య నీలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మన మోత్కూరు వాట్సాప్ గ్రూప్ ప్రతినిధులు స్పందించి దాతల నుంచి సేకరించిన రూ.19వేలను గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ప్రతినిధులు సోంబాబు, వెంకన్న, శ్రీనివాసరావు, మత్స్యగిరి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# చండీశ్వర భవనాన్ని స్వాధీనం చేసుకుంటాం

- యెగ్గె మల్లేశం నిర్ణయం పట్ల కురుమ కులస్తుల మండిపాటు
- కురుమ ట్రస్టు చైర్మన్, అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని డిమాండ్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు కర్రె వెంకటయ్య

ఆలేరు టౌన్, మే 15 : యాదగిరిగుట్టలో దాతల సహకారంతో నిర్మించిన చండీశ్వర భవనాన్ని త్వరలో స్వాధీనం చేసుకుంటామని కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు, మాజీ సర్పంచ్ కర్రె వెంకటయ్య, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం అన్నారు. చండీశ్వర భవనం ముమ్మాటికీ కురుమ కులస్తులదేనని పేర్కొన్నారు. ఆలేరులో గురువారం కురుమ సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. యెగ్గె మల్లేశం తీరు పట్ల కురుమ కులస్తులు తీవ్రంగా మండిపడుతున్నారన్నారు. ఆయన కురుమ సంఘాల పేరుతో పదవులు అనుభవించి కులానికి చేసిందేమీ లేదని మండిపడ్డారు. కురుమ సంఘం అధ్యక్ష పదవికి, కురుమ ట్రస్టు చైర్మన్‌కు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చండీశ్వర భవనం పేరుతో సొంత భవనాలను నిర్మించుకున్నామని వారు చెప్పడం సరికాదన్నారు. భవనం వద్దకు కురుమ కులస్తులు రావద్దని చెప్పడం అవమానంగా ఉందని పేర్కొన్నారు. యెగ్గె మల్లేశం వల్ల కురుమ కులస్తులకు న్యాయం జరుగలేదని, ఆయన స్వలాభాల కోసమే తన పదవులను వినియోగించారని విమర్శించారు. ఇకనైనా తన వంకర బుద్ధిని మానుకొని కురుమ కులస్తులకు చెందాల్సిన చండీశ్వర్ భవనాన్ని అప్పగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సొంత స్థలాన్ని కొనుగోలు చేసి కురుమ సంఘం భవనాన్ని నిర్మించి కురుమ సంఘానికి ఆయన జాతీయం చేయాలన్నారు. దీనిపై స్పందించకుంటే భవనాన్ని స్వాధీనం చేసుకుంటామని, ఆయన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరపు రాములు, పట్టణ అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనూరాధ బీరయ్య నాయకులు మహేందర్, పర్వతాలు, అచ్చయ్య, మహేశ్, పోచయ్య, వెంకటేశ్, మల్లేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అందాల భామలను అడ్డుకుంటారని ముందస్తు అరెస్టులు


ఆత్మకూరు(ఎం) : బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు అరుణను తన ఇంటి వద్ద అరెస్ట్ చేస్తున్న పోలీసులు


భువనగిరి అర్బన్ : తెలంగాణ జాగృతి నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పట్టణ పోలీసులు

భువనగిరి అర్బన్, మే 15 : యాదగిరిగుట్ట, భూదాన్ పోచంపల్లికి విచ్చేసిన అందాల భామల పర్యటనను అడ్డుకుంటారని ఆయా సంఘాల నాయకులను పోలీసులు గురువారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక స్టేషన్లకు తరలించారు. భువనగిరి పట్టణ పోలీసులు తెలంగాణ జాగృతి నాయకులను అరెస్టు చేసి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో జాగృతి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సుజిత్‌రావు, మహిళా నాయకులు ఉన్నారు.

### మహిళా సమాఖ్య నాయకుల అరెస్టు

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట క్షేత్రంలో ప్రపంచ సుందరీమణుల పర్యటనను అడ్డుకుంటారన్న సమాచారంతో అఖిల భారత మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మతోపాటు మహిళా నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. తెల్లవారుజామున పట్టణంలోని ఆమె ఇంటి వద్ద హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జంగమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రపంచ అందాల పోటీలు నిర్వహించడం సిగ్గు చేటన్నారు. ఇటువంటి సంప్రదాయాలు దేశానికి మంచిది కాదని హితవు పలికారు.

### చౌటుప్పల్‌లో డీవైఎఫ్ఐ నాయకులు..

చౌటుప్పల్ : మండలంలో 13మంది డీవైఎఫ్ఐ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అంటూనే కోట్లు ఖర్చు పెట్టి అందాల పోటీలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. యువతకు ఉపాధి అవకాశాలు కావాలి.. అందాల పోటీలు ఎందుకని ప్రశ్నించారు. అరెస్ట్ అయిన వారిలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు నత్తి నరేశ్, మండల నాయకులు పల్లె శివకుమార్, మాని కుమారస్వామి, జంగిలి సాయినాథ్, బర్రె శశిధర్ ఉన్నారు.

భూదాన్ పోచంపల్లి : ప్రజాసంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చేనేత కార్మికుల ఆకలి బాధలు, కష్టాలు చూడమంటే.. అక్రమంగా అరెస్టు చేస్తారా? అని ఈ సందర్భంగా నాయకులు ప్రశ్నించారు. అరెస్టు అయిన వారిలో సీపీఎం నాయకుడు మంచాల మధు, పీవైఎల్ పట్టణ ప్రధాన కార్యదర్శి పగడాల శివ, నాయకులు దుబ్బాక జగన్, గోరుగంటి ముత్యాలు, పోతగల నరసింహ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్‌రెడ్డిని పోలీసులు ఇంటి వద్ద ముందస్తుగా అరెస్ట్ చేశారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి ఆత్మహత్య



యాదగిరిగుట్ట, మే 15 : అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నకందుకూరు గ్రామానికి చెందిన ఎర్ర జగదీశ్ (23) కొంతకాలంగా ఉప్పల్‌లో నివాసం ఉంటూ కారు నడుపుతున్నాడు. ఈ నెల 1న గ్రామానికి వచ్చి తిరిగి వెళ్లిపోయాడు. 5రోజులుగా యువకుడి నుంచి ఫోన్ రాకపోవడంతోపాటు ఎలాంటి సమాచారం తెలియకపోవడంతో తండ్రి మల్లయ్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గురువారం ఉప్పల్‌లోని జగదీశ్ నివాసముంటున్న అద్దె గదిలోకి వెళ్లి చూడగా అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకుని మృతిచెంది ఉన్నాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి

- ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్

ఆత్మకూరు(ఎం), మే 15 : పార్లమెంట్ నుంచి పంచాయతీ సమితి వరకు గ్రామీణ కళాకారులను ప్రోత్సహించి ఆదుకోవాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సాంస్కృతిక ఉద్యమాల్లో ప్రజా కళాకారుల పాత్ర మరువలేనిదన్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమం వరకు ప్రజా కళాకారుల ఆటపాటలు ఉత్తేజాన్ని పరిచి చైతన్యం కలిగించాయని తెలిపారు. అర్హులైన కళాకారులందరికీ ఇండ్ల స్థలాలు, పెన్షన్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం యాదగిరిగుట్టలో జరిగే బ్రహ్మోత్సవాల్లో జానపద, యక్షగానం, కోలాటం కళాకారులకు గుర్తింపు కార్డులు అందజేసి కలలు ప్రదర్శించే అవకాశం ఇవ్వాలన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వేముల సదానందం, మండల కార్యదర్శి ఎస్‌కే హైమద్, సూరారం మల్లేశం, యాదయ్య పాల్గొన్నారు.

## ఆటో పల్టీ.. ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు


రోడ్డు పక్కన పల్టీ కొట్టిన ఆటో

వలిగొండ, మే 15 : ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి ఒకరు మృతిచెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని అక్కంపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం జిల్లా రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన లాడె సుధాకర్, లాడె అంజాజీ కలిసి వాహన బ్యాటరీల వ్యాపారం నిమిత్తం గురువారం చౌటుప్పల్‌కు వెళ్లారు. వ్యాపారం ముగించుకుని తిరుగు వెళ్తుండగా.. అక్కంపల్లి గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ఆటో పల్టీ కొట్టింది. దాంతో ఆటో నడుపుతున్న సుధాకర్ అక్కడికక్కడే మృతిచెందాడు. అంజాజీకి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి వచ్చి పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం, అంజాజీకి వైద్యం కోసం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు.

# సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ


వలిగొండ : శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న ఎంఈఓ భాస్కర్

వలిగొండ, మే 15 : ప్రభుత్వం నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో గురువారం ఆయన మాట్లాడారు. విద్యార్థులు వేసవి సెలవులో సమయాన్ని వృథా చేయకుండా, చెడు వ్యసనాలకు లోనుకాకుండా క్రీడలు, భాషా, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రభుత్వం వేసవి శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో పాలకూర వెంకటేశం, కొండూరు బాలరాజు, గంజి చండీప్రసాద్, స్వామిరాజు, నాగేందర్, లింగయ్య, వెంకట్‌రెడ్డి, విమల, రాములు, సాయికుమార్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను ఎంఈఓ మహదేవరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ నెల 31వరకు జరుగనున్న శిక్షణ తరగతులను 6నుంచి 9వరకు చదువుతున్న విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని కొలనుపాక జడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను హెచ్‌ఎం ఆకుల వేణుగోపాల్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, గంగుల శ్రీనివాస్, మోత్కూరి ఐలయ్య, ఫిజికల్ డైరెక్టర్ జోసెఫ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రాలు విజ్ఞానంతోపాటు వినోదాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిత్యం ఉదయం 8నుంచి 11గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని, యోగా, స్పోకేన్ ఇంగ్లిష్, లైఫ్ స్కిల్స్, క్యారమ్స్, చెస్, డ్రాయింగ్‌లో శిక్షణ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ గురువా రావు, విద్యా కమిటీ చైర్మన్ ఊదరి పద్మ, ప్రధానోపాధ్యాయురాలు డి.భార్గవి, ఉపాధ్యాయులు డి.వెంకటేశ్వర్‌రావు, ఎం.లింగయ్య, ఎం.రమాదేవి, కె.శోభారాణి, జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ఎంఈఓ టి.గోపాల్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు ఆసక్తిని పెంచే చదరంగం, కరాటే, క్యారమ్, వాలీబాల్, స్కిప్పింగ్ వంటి పోటీల్లో తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు డి.అరవిందరాయుడు, ఉపాధ్యాయులు రాంప్రసాద్, బత్తిని రామకృష్ణ, జయశ్రీ, అంజయ్య, వెంకటాచారి, సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.


ఆలేరు రూరల్ : కొలనుపాక జడ్పీహెచ్‌ఎస్ సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం వేణుగోపాల్

## భాస్కర్‌రెడ్డికి ఎమ్మెల్యేల పరామర్శ


భాస్కర్‌రెడ్డిని పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

రాజాపేట, మే 15 : మండలంలోని బసంతాపురం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు మెండు భాస్కర్‌రెడ్డి భార్య ఇటీవల మృతిచెందింది. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం భాస్కర్‌రెడ్డిని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. వారి వెంట నాయకులు మేక సోమిరెడ్డి, మసిరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, వనజారెడ్డి ఉన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

చౌటుప్పల్ రూరల్, మే 15 : ట్రాన్స్‌పోర్టు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో ఆల్ ఇండియా ట్రాన్స్‌పోర్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా పని చేస్తుందన్నారు. నూతన చట్టం బీఎన్‌ఎస్ 106 (1)(2) అమలైతే ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లకు 10 సంవత్సరాల జైలు శిక్ష, ఏడు లక్షల జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ పాషా, ట్రాక్టర్స్ వర్కర్స యూనియన్ నాయకులు స్వామిగౌడ్, జావీద్, దాసు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఏఈఓ ప్రణీతను విధుల్లోకి తీసుకోవాలి


దూది వెంకటాపురంలో నిరసన తెలుపుతున్న రైతులు


రాజాపేట, మే 15 : సస్పెన్షన్‌కు గురైన దూది వెంకటాపురం సెక్టార్ ఏఈఓ ప్రణీతను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు గురువారం నిరసన తెలిపారు. కొనుగోలు కేంద్రానికి దళారులు తెచ్చిన ధాన్యాన్ని ఏఈఓ తిరస్కరించిందని, ఈ విషయాన్ని మండల అధికారులకు సైతం తెలిపారని అన్నారు. అలాంటిది ఉన్నతాధికారులు వచ్చి తప్పు చేయని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న ఏఈఓను సస్పెండ్ చేయడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

## సహకార బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి


బ్యాంకు సేవల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మేనేజర్ మహమ్మద్ అలీ షరీఫ్

రాజాపేట, మే 15 : నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని మహమ్మద్ ఆలీ షరీఫ్ సూచించారు. మండల కేంద్రంలో ఎఫ్ఎల్‌సీ కార్యక్రమంలో భాగంగా బ్యాంక్ అందిస్తున్న సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు సేవింగ్ అకౌంట్ అందజేస్తున్నామని, తులం బంగారంపై రూ.63వేల రుణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌తోపాటు లాకర్ సౌకర్యం ఉందన్నారు. అంతకుముందు బ్యాంక్ అందిస్తున్న సేవల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, నాయకులు గౌటె లక్ష్మణ్, నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్, బెడిదె వీరేశం, వెంకటేశం, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ


టంగుటూరులో సామాజిక తనిఖీలో ఉపాధి హామీ కూలీలు

ఆలేరు రూరల్, మే 15 : మండలంలోని టంగుటూరు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనుల గ్రామ స్థాయి తనిఖీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన పనులను ఒక్కొక్కటిగా వివరిస్తూ తనిఖీ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్‌పర్సన్ శ్రీను, ఏపీఓ అరుణ, పంచాయతీ కార్యదర్శి రాహుల్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ధర్మశాల కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

భువనగిరి అర్బన్, మే 15 : పట్టణంలోని మహాలక్ష్మి ధర్మశాల నూతన కమిటీని నియమించారు. ధర్మశాల ఆవరణలో ఎండోమెంట్ అధికారి లక్ష్మి గురువారం నూతన కమిటీ చైర్మన్ మంచికంటి కృష్ణమూర్తి, సభ్యులు బెలిదె ఆనంద్, జూలూరు కృష్ణమూర్తి, కుక్కడపు సంతోష్‌కుమార్, రంగా పద్మావతితో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, కృష్ణయాదవ్, కైరంకొండ వెంకటేశ్, పడిగెల ప్రదీప్, రాచమల్ల రమేశ్, బాలేశ్వర్ పాల్గొన్నారు.